మార్కెట్లో కూరగాయల మంట

- అమాంతం పెరిగిన ధరలు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు


పూతలపట్టు సంతలో కూరగాయల విక్రయం

పూతలపట్టు: మార్కెట్‌లో కూరగాయల ధరలు మండుతున్నాయి. టమాట మొదలుకుని మిరప కాయలు, బెండ, బీరకాయలు, బీట్‌రూట్, బంగా ళాదుంప, క్యారెట్, వంకాయలు.. ఇలా ఏది కొనా లన్నా కేజీ రూ.50 నుంచి రూ.100 పైగా పలు కుతున్నాయి. వీటితో పాటు ఆకుకూరలు, కొత్తిమీర కొనాలన్నా కట్ట రూ.20 నుంచి రూ.50 చెబుతున్నారని గృహిణులు ఆవేదన వ్యక్తం చేశారు. వీటికి తోడు చికెన్, మాంసం, కోడుగుడ్డు ధరలు కూడా ఆకాశాన్ని అంటుతుండడంతో ఏమి కొనాలో దిక్కుతోచడం లేదని సామాన్యులు వాపోతున్నారు.

మార్కెట్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	ధర (కేజీ)	కూరగాయలు	ధర (కేజీ)
టమాట	రూ. 80	బంగాళదుంప	రూ.75
బీరకాయలు	రూ.100	చిక్కుడు కాయలు	రూ.120
పచ్చిమిరప	రూ.100	బీన్స్	రూ.180
బెండకాయలు	రూ.100	చికెన్	రూ.300
బీట్‌రూట్	రూ.50	మటన్	రూ.800
క్యారెట్	రూ.80	కోడిగుడ్లు(డజన్)	రూ.80

కొనలేకపోతున్నాం

సంతలో కూరగాయలు ఏమి కొనాలన్నా ధరలు చూస్తే భయమేస్తోంది. ఎప్పుడూ లేని విధంగా కూరగాయలు ధరలు పెరిగిపోయాయి. రూ.500 తీసుకుని సంతకు వెళ్తే నాలు గైదు కేజీల కూరగాయలు కూడా కొనలేకపోతున్నాం. ధరలు ఇలా ఉంటే ఏమి కొని తినాలో తెలియడం లేదు –సుగుణమ్మ, గృహిణి, అమ్మేపల్లె, పూతలపట్టు

ధరలు చాలా పెరిగాయి

మార్కెట్లలో కూరగాయలు ధరలు ఎప్పుడూ లేని విధంగా పెరిగాయి. సంతలో ఏమి కొనాలన్నా కేజీ రూ. వంద దాకా చెబుతున్నారు. సామాన్యులు కూరగాయలు కొనే పరిస్థితి లేదు. నిత్యావసరాలకు ఎక్కువగా ఖర్చు పెట్టాల్సి వస్తోంది.

– గుణశేఖర్, ఆకనంబట్టు, పూతలపట్టు

క్లుప్తంగా

నల్లపురెడ్డిపల్లెలో ఫ్యామిలీ డాక్టర్


రోగులకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి మోహన్‌వేలు

తవణంపల్లె: మండలంలోని నల్లపురెడ్డిపల్లెలో బుధవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వ హించారు. డాక్టర్ మోహన్‌వేలు గర్భిణులు, బాలింతలు, బీపీ, మధుమేహం వ్యాధిగ్రస్తు లకు వైద్య పరీక్షలు నిర్వహించారు. గర్భి ణులు ఆసుపత్రిలోనే కాన్పులు చేసుకోవాలని కోరారు. క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యవంతమైన శిశువుకు జన్మనిస్తారని గర్భిణులకు సూచించారు. 104, 108 వాహన సేవలను సద్వినియోగం చేసుకోవాన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ రాజామణి, ఆరోగ్య కార్యకర్త సుబ్రమణ్యం రెడ్డి, ఏఎన్‌ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశాకా ర్యకర్తలు పాల్గొన్నారు.

తప్పుడు ప్రచారం సరికాదు

చిత్తూరు కార్పొరేషన్: రాష్ట్ర వాణిజ్య పన్ను లశాఖ సర్వీసెస్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణపై ఆరోపణలు అవాస్తవమని ఆ సంఘం డివిజన్ అధ్యక్షుడు పూర్ణం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రసాద్‌రెడ్డి, కార్య దర్శి గిరిధర్ ఒక సంయుక్త ప్రకటనలో తెలి పారు. ఉద్యోగుల సమస్యలపై పోరాడిన ఆయ నపై కొందరూ పనిగట్టుకొని తప్పుడు ప్రచారం చేయడం సరికాదని పేర్కొన్నారు. కొందరి స్వలాభం కోసం విమర్శలు చేస్తున్నా రని, తీరు మార్చుకుని ఏకతాటిపై నడవాలని హితవు పలికారు.

గో సంరక్షణ ట్రస్టుకు విరాళం


విరాళమిస్తున్న హైదరాబాద్ వాసులు

కాణిపాకం: కాణిపాకంలోని శ్రీవరసిద్ధి వినా యకస్వామి దేవస్థాన గోసంరక్షణ ట్రస్టుకు బుధవారం విరాళం అందింది. హైదరాబాద్‌కు చెందిన శ్రీహాస్ ఆర్య కుటుంబ సభ్యులు రూ.1,00,116 విరాళంగా అందజేశారు. దాత కుటుంబ సభ్యులకు ఆలయ అధికారులు స్వామివారి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా ప్రభుత్వాస్పత్రి తనిఖీ


సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

చిత్తూరు రూరల్ (కాణిపాకం): జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో సరైన వైద్యం అందలేదంటూ తనకు ఒక్క ఫిర్యాదు కూడా రాకూడదని ఎమ్మె ల్యే గురజాల జగన్‌మోహన్ అన్నారు. చిత్తూరు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిని బుధవారం ఆయన తనిఖీ చేశారు. పలు వార్డులను పరిశీలించారు. రోగులతో మాట్లాడి సమస్యలను తెలుసుకు న్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ ఆస్పత్రిలో చిన్నపాటి సమస్యలకు కూడా రెఫర్ చేస్తున్నారని తన దృష్టికి వచ్చిం దన్నారు. నెల వ్యవధిలో ఆస్పత్రి తీరు మారా లని, ఆ తర్వాత మళ్లీ సమస్యలు ఉన్నట్టు తన దృష్టికి వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. తనిఖీలో నగరపాలక సంస్థ కమిషనర్ అరుణ, అపోలో నిర్వాహకులు నరేష్‌కుమార్‌రెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థినులకు వైద్య పరీక్షలు


విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ జయేష్

పుంగనూరు: సంక్షేమ హాస్టళ్ల విద్యార్థినులు ఆరోగ్య సంరక్షణకు తగు జాగ్రత్తలు తీసుకో వాలని డాక్టర్ జయేష్ అన్నారు. బుధవారం స్థానిక గిరిజన సంక్షేమ హాస్టల్‌లో ఆయన వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థినుల రక్త నమూనాలు సేకరించారు. వారికి వైద్య పరీ క్షలు చేసి మందులు పంపిణీ చేసి మాట్లాడారు. ఏదైనా అనారోగ్య సమస్యలతో బాధప డుతున్న పక్షంలో నిర్లక్ష్యం చేయకుండా ఆస్ప త్రిలో వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. సీజనల్ వ్యాధుల గురించి, వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పౌష్టికా హారం ఆవశ్యకత గురించి తెలియజేశారు. అలాగే రక్తహీనత వ్యాధిపై అవగాహన కల్పిం చారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పక్వానికి వచ్చిన కాయలకే మంచి ధర


మార్కెట్‌లో మామిడి కాయలను పరిశీలిస్తున్న హెచ్‌ఓ సాగరిక

బంగారుపాళెం: పక్వానికి వచ్చిన మామిడి కాయ లను కోసి విక్రయిస్తేనే మంచి ధర వస్తుందని ఉద్యానశాఖ అధికారి సాగరిక అన్నారు. బుధవారం స్థానిక మామిడి మార్కెట్‌ను ఆమె సం దర్శించారు. మండీలకు రైతులు తీసుకు వచ్చిన మామిడి కాయలను పరిశీలించారు. తోతాపురి కాయలను రైతులు ర్యాంప్‌లలో, మండీలలో విక్ర యించకుండా నేరుగా ఫ్యాక్టరీలకు తీసుకు వెళ్లా లన్నారు. ఫ్యాక్టరీల్లో టన్నుకు రూ.1000 నుంచి రూ.1500 వరకు ఎక్కువ ఆదాయం వస్తుంద న్నారు. ఇతర రకాలను మాత్రం మండీలకు తరలిం చి విక్రయించుకోవాలని సూచించారు. పక్వానికి వచ్చిన కాయలకు మంచి ధర ఉంటుందన్నారు.

విద్యార్థులకు ఎనీమియాపై అవగాహన


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ లోహిత్ చెంగల్‌రాయన్

బంగారుపాళెం: స్థానిక గిరిజన గురుకుల పాఠశా లలో బుధవారం విద్యార్థులకు సికిల్ సెల్ ఎనీమి యా(ఎర్రరక్తకణాల రుగ్మత)పై తుంబకుప్పం పీహెచ్‌సీ డాక్టర్ లోహిత్ చెంగల్‌రాయన్ అవ గాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ, సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి వారసత్వంగా తల్లిదండ్రుల నుంచి సంక్రమిస్తోందన్నారు. రక్తకణాల సంఖ్య తగ్గిపోవడం, కళ్లు పసుపు రంగులోకి మారడం, తీవ్రమైన కీళ్లనొప్పులు, ఒళ్లు నొప్పులు, శ్వాస తీసు కోవడంలో ఇబ్బంది, అలసట వంటి వ్యాధి లక్ష ణాలు ఉంటాయన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రా లలో రక్తపరీక్షల చేసి వ్యాధి నిర్ధారణ చేస్తారన్నారు. 1 నుంచి 40 ఏళ్ల లోపు ఉన్న గిరిజనులు వైద్య పరీ క్షలు చేయించుకోవాలని కోరారు. 2027 నాటికి సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలన కోసం సం క్షేమ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థు లకు రక్తహీనత పరీక్షలు నిర్వహించారు. కార్యక్ర మంలో ప్రిన్సిపల్ వెంకటసుబ్బయ్య, హెల్త్ సూపర్ వైజర్ రమాదేవి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా గంగ జాతర


బంగారుపాళెం: అమ్మవారికి పూజలు

బంగారుపాళెం: మండలంలోని తగ్గువారిపల్లె పం చాయతీ ఇందిరమ్మకాలనీలో బుధవారం రాత్రి గం గమ్మ జాతర బుధవారం వైభవంగా జరిగింది. మం గళవారం రాత్రి అమ్మవారి శిరస్సును విశేషంగా అలంకరించి గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. బుధవారం తెల్లవారు జామున నడివీధిలో ఏర్పాటు చేసిన మండపంలో గంగమ్మను కొలువుదీర్చారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించి మొక్కులు చెల్లించారు. రాత్రి అమ్మవారిని బాణాసంచా పేలుళ్ల సందడి నడుమ జలప్రవేశానికి తరలించారు. అదే విధంగా మండలంలోని పాలేరు దళితవాడలో బుధవారం రాత్రి గంగమ్మను యువత కేరింతల నడుమ జలప్రవేశానికి తరలించారు.

దాసార్లపల్లెలో


వి.కోట: ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన పూలగెరిగ, అమ్మవారి శిరస్సుతో నృత్యాలు

వి.కోట: మండలంలోని దాసార్లపల్లెలో గంగమ్మ జాతరను బుధవారం వైభవంగా నిర్వహిం చారు. మంగళవారం రాత్రి గ్రామంలో ఆలయం ముందు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్ర మాలు గ్రామస్తులను అలరించాయి. అలాగే ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అగ్నిగుం డంలో ప్రవేశించి భక్తులు మొక్కులు చెల్లించారు. అమ్మవారి శిరస్సును తలపై పెట్టుకుని అగ్నిగుం డంలో ప్రవేశించారు. ఇక పూల గెరిగతో పుర వీధుల్లో డప్పులు, మంగళవాయిద్యాల హోరు నడుమ ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆలయం వద్ద భక్తులు పొంగళ్లు పెట్టారు. అనం తరం అమ్మవారిని జల్ది కార్యక్రమం నిర్వహిం చారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై సంబరాలు చేసుకున్నారు.

ప్రకృతి వ్యవసాయ విధానాలు భేష్


ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలిస్తున్న పద్మావతి

తిరుపతి రూరల్: తిరుపతి ప్రాంతంలో అమలు చేస్తున్న ప్రకృతి వ్యవ సాయ విధానాలు భేషుగ్గా ఉన్నాయని సెర్ప్ రాష్ట్ర డైరెక్టర్ పద్మావతి అభినం దించారు. తిరుపతి రూరల్ మండలం వేమూరు గ్రామంలో దామా అయ్య ప్పనాయుడు వ్యవసాయ క్షేత్రాన్ని బుధవారం ఆమె సందర్శించారు. ఇక్కడ పాటిస్తున్న ప్రకృతి వ్యవసాయ విధానాలను ఆమె పరిశీలించారు. వర్మీ కంపోస్ట్ తయారీ, పట్టుపరి శ్రమ, మామిడి, పీఎండీఎస్ విధానాలపై ఆయన అవలంబిస్తున్న ప్రకృతి వ్యవసాయ విధానాలను అడిగి తెలుసుకున్నారు. తక్కువ ఖర్చుతో ప్రకృతి వ్యవసాయంతో ఎంత ఆదాయాలను ఆర్జిస్తు న్నారు? అనే అంశాలపై ఆరా తీశారు. డీఆర్‌డీఏ పీడీ ప్రభావతి, శ్రీనివాస్, అయ్యప్పనాయుడు, ధనంజయరెడ్డి, ఏపీఎం ఆదినారాయణ, అధికా రులు పాల్గొన్నారు.

ఆరోగ్య సూత్రాలు పాటించాలి


రోగి సమస్యను తెలుసుకుంటున్న వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్

ఐరాల: ప్రజలు ఆరోగ్య సూత్రాలు తప్పక పాటిం చాలని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రవీణ్‌కు మార్ కోరారు. మండలంలోని కోనగుంటలో బుధ వారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. 104 వాహనంలో గర్భిణులు, బాలింతలు, వృ ద్ధులు, బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు పం పిణీ చేశారు. ఆ తర్వాత మంచానికే పరిమితమైన దీర్ఘకాలిక రోగుల ఇళ్ల వద్దకే వెళ్లారు. వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని మందులు అందజేశారు. ఆరో గ్యపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజే శారు. రక్తహీనత బారిన పడకుండా ఉండేందుకు పండ్లు, తాజా కూరగాయలు, ఆకుకూరలు ఎక్కు వగా తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఎ న్‌ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

21 నుంచి కావమ్మ, మారయ్య తిరునాళ్ల

సదుం: మండలంలోని భట్టువారిపల్లెలోని శ్రీకావ మ్మ, మారయ్య ఆలయంలో ఈనెల 21 నుంచి తిరునాళ్ల నిర్వహించనున్నట్టు బెస్త సంఘం నాయ కులు చెప్పారు. 21న రాత్రి అభిషేకం, ఆరాధన, జంగాల కథ, 22న కల్యాణోత్సవం, జంగాల కథ, సారె పంపిణీ, 23న జంగాల కథ, అగ్నిగుండ ప్రవేశం కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు వివరిం చారు. భక్తులు పాల్గొనాలని కోరారు.

నర్సింగ్ విద్యార్థులకు క్లినికల్ శిక్షణ


జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో ప్రిన్సిపల్ కృష్ణారావు

గుడుపల్లె: వైద్య విద్య కళాశాలలో నర్సింగ్ విద్యా ర్థులు నైతిక విలువలు పాటించాలని కళాశాల ప్రిన్సి పల్ హెచ్‌ఆర్ కృష్ణారావు అన్నారు. బుధవారం పీఈ ఎస్ కళాశాలలో 2023–2024 సంవత్సరం అడ్మిషన్లు పొందిన నర్సింగ్ విద్యార్థులకు క్లినికల్ శిక్షణ కార్యక్ర మాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన మాట్లాడారు. నర్సింగ్ విద్యార్థులకు వైద్యులు కన్నా సమాజంలో ఎంతో గౌరవం ఉందన్నారు. వృత్తిలో నైతిక విలు వలు పాటించిన నర్సింగ్ విద్యార్థులకు మంచి భవి ష్యత్తు ఉంటుందన్నారు. రోగుల ఆరోగ్య సంరక్షణకు నర్సులు వెన్నెముకలాంటి వారని పేర్కొన్నారు. అనంతరం నర్సింగ్ విద్యార్థులతో దీపాలు వెలిగిం చారు. వృత్తి ధర్మాన్ని పాటించడం ఒక ప్రమాణంగా స్వీకరించాలని వారికి మార్గదర్శనం చేశారు. కార్యక్ర మంలో పీఈఎస్ యూనివర్సిటీ ప్రిన్సిపల్ అరుల్‌మె జిల్, సూపరింటెండెంట్ సుబ్రమణ్య, వైద్యులు అభి రామి, డేనియల్ సుభాష్ సింగే, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి విరాళం


విరాళం అందజేస్తున్న దాతలు

చంద్రగిరి: గ్రామదేవత శ్రీమూలస్థాన ఎల్లమ్మ అమ్మవారి ఆలయ పునర్ నిర్మాణంలో భాగంగా పలువురు దాతలు తమ వంతు సహాయ సహకారా లను అందజేస్తున్నారు. ఈనేపథ్యంలో బుధవారం తిరుపతి రూరల్ తనపల్లి క్రాస్‌కు చెందిన ప్రభా వతి, భాస్కర్‌నాయుడు దంపతులు రూ. 1,02,119 ఆలయ ఈఓ పుట్టా రామకృష్ణారెడ్డికి విరాళంగా అందజేశారు. ఈసందర్భంగా ఆయన వారికి అమ్మవారి ప్రత్యేక దర్శన ఏర్పాట్లను చేసి, తీర్థ ప్రసాదాలను అందజేశారు.


బెంచీ కింద పడేసిన పుస్తకాలు

పాఠ్య పుస్తకాలకు భద్రతేదీ?

చిత్తూరు రూరల్(కాణిపాకం): బడి అంటే దేవాల యంతో సమానంగా చూస్తాం. పుస్తకమంటే సర స్వతీదేవిగా భావిస్తాం. ఇక ప్రైవేటు స్కూల్‌లో పాఠ్య పుస్తకాలంటే..ఎంత భద్రంగా ఉంచుతారో అందరికీ తెలిసిందే. అయితే ప్రభుత్వం ఉచితం గా పిల్లలకు సరఫరా చేసే పుస్తకాలకు భద్రతక రువుతోంది. ఎక్కడిపడితే అక్కడ పడేస్తున్నారు. 9వ తరగతికి చెందిన కొన్ని పాఠ్యపుస్తకాలు చిత్తూరులోని ఎంపీడీఓ కార్యాలయ బయట ఉన్న ఓ బెంచీ కింద పడేసి వెళ్లిపోయారు. అవి కొన్ని చిందర వందరగా పడి ఉన్నాయి. రోడ్డున్న వెళ్లే వారు కూడా ఓ పుస్తకాన్ని అలా పట్టుకెళ్లచ్చు. దీని చూసి కొంత మంది ఉద్యోగస్తులు, ప్రజలు చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు.

భక్తాగ్రేసురుడిపై శ్రీరాముని అభయ ప్రదానం


ఊంజల్ సేవలో సీతాలక్ష్మణ సమేతంగా శ్రీరామచంద్రుడు

తవణంపల్లె: మండలంలోని టి.పుత్తూరు శ్రీకోదండ రామస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి హనుమంత వాహనం పై విహరిస్తూ భక్తులను శ్రీరామచంద్రమూర్తి కటా క్షించారు. ఉదయం ఆలయంలో శ్రీసీతారామలక్ష్మ ణులు, ఆంజనేయస్వామికి అభిషేక పూజలు, అలంకరణలు జరిగాయి. సాయంత్రం సీతారామ లక్ష్మణుల ఉత్సవమూర్తులకు ఊంజల్‌సేవ నేత్రప ర్వంగా జరిగింది. తదుపరి ఉత్సవమూర్తులకు అభిషేక పూజలు నిర్వహించి, ధూపదీపనైవేద్యాలు సమర్పించారు. రాత్రి హనుమంత వాహన సేవను ఘనంగా నిర్వహించారు. ఉభయదారులు చెన్నైకి చెందిన కుమార్‌వేల్ కుటుంబసభ్యులు పూజా సామగ్రి, వివిధ రకాల ప్రసాదాలు, సుగంధభరిత పుష్పాలను మంగళవాయిద్యాలు, మేళతాళాలతో ఊరేగింపుగా తీసుకొచ్చి సమర్పించారు. అనం తరం శ్రీస్వామివారి ఉత్సవమూర్తిని సర్వాంగ సుం దరంగా అలంకరించి హనుమంత వాహనంపై కొలువుదీర్చి పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు ఇంటింటి వద్ద కొబ్బరికాయలు కొట్టి, కర్పూర హార తులు సమర్పించారు.


హనుమంతుడిపై విహరిస్తున్న శ్రీరాముడు

నేడు శేష వాహన సేవ

బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం ఆలయంలో ప్రత్యేక అభిషేక పూజలు ఉంటాయి. సాయంత్రం ఊంజల్‌సేవ, రాత్రి శేష వాహన సేవ జరుగుతుందని ఆలయ వంశపారంపర్య ధర్మకర్త పి.సిద్ధేశ్వరరెడ్డి, తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వైభవంగా అర్జున తపస్సు


అర్జున వేషధారి విసురుతున్న పూలు, నిమ్మకాయలు పట్టుకుంటున్న భక్తులు

పాలసముద్రం: మండలంలోని కృష్ణజిమ్మాపురంలో ఉన్న శ్రీద్రౌపదీ సమేత ధర్మరాజులస్వామి ఆల యంలో జరుగుతున్న మహాభారతయజ్ఞంలో భాగంగా బుధవారం రాత్రి ద్రౌపదీ మానసంరక్షణ, అర్జున తపస్మాన్ కార్యక్రమం వైభవంగా నిర్వహిం చారు. మెదవాడ గ్రామానికి చెందిన అర్జున వేషధారి భాస్కర్ మెట్టు, మొట్టుకూ పరమ శివుడిని వేడుకుంటూ పద్యాలు ఆలపిస్తూ తపస్సుమానును అధిరోహించాడు. ఈ సందర్భంగా సంతానం లేనితో మహిళలు తపస్సు మాను వద్ద వరపడి, సం తానం కలగాలని వేడుకున్నారు. అర్జునుడు తపస్సుమాను పైనుంచి పూలు, నిమ్మకాయలు, వీభూది పండ్లు విసరడంతో వాటి కోసం భక్తులు ఎగబడ్డారు. దీంతో తోక్కిసలాట చోటు చేసుకుంది. మండలంలోని గ్రామాలతోపాటు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి, తపస్మాన్ కార్యక్రమాన్ని వీక్షించారు.


ద్రౌపదీ మానసంరక్షణ ప్రదర్శనలో కళాకారులు

అనుమానాస్పదస్థితిలో చిత్తూరు వాసి మృతి

తిరువళ్లూరు: చిత్తూరు జిల్లా నగరికి చెందిన వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటనపై మప్పేడు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. వివరాల్లోకి వెళితే.. చిత్తూరు జిల్లా నగరికి చెందిన నరసింహన్(55) ఐదేళ్లుగా పేరంబాక్కం లోని సెలూన్‌లో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో పేరంబాక్కం గ్రామానికి చెందిన వితంతు మహిళ గౌరితో పరిచయం ఏర్పడి ఇద్దరు సహజీవనం చేస్తున్నారు. మద్యం సేవించే అల వాటు ఉన్న నరసింహన్ తన సొంతూరైన నగరికి వెళుతున్నట్టు చెప్పి, గత 17వ తేదీన పేరంబాక్కం నుంచి నగరికి బయలుదేరాడు. అయితే మరుసటి రోజు పేరంబాక్కంలోని ప్రభుత్వ వైద్యశాలకు సమీ పంలో ఉన్న వినాయకుడి ఆలయం వద్ద స్పృహ తప్పి పడిపోయి ఉన్నట్టు స్థానికులు గౌరికి సమా చారం అందించారు. సంఘటన స్థలానికి వచ్చి పరి శీలించగా అప్పటికే నరసింహన్ మృతి చెందినట్టు నిర్ధారించి పోలీసుల సాయంలో మృతదేహాన్ని తర లించారు. నరసింహన్ మృతికి అతిగా మద్యం సేవించడమే కారణమా? లేదా ఎవరైనా హత్య చేసి పడేశారా? అన్న కోణంలో మప్పేడు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తును చేపట్టారు.

శాస్త్రోక్తంగా ధ్వజారోహణం


పూజల్లో పాల్గొన్న భక్తులు

వెదురుకుప్పం: మండలంలోని చవటగుంటలో ఉ న్న శ్రీద్రౌపదీ సమేత ధర్మరాజుల ఆలయంలో జరగనున్న మహా భారత ఉత్సవాలను పురస్క రించుకుని బుధవారం ఆలయంలో ధ్వజారో హణ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అంతకు ముందు ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేక పూజలు చేశారు. అనంతరం సకల దేవతలకు ఆహ్వానం పలుకుతూ ధ్వజారో హణం నిర్వహించారు. గురువారం నుంచి ఆల యంలో ఉత్సవాలు జరుగుతాయని ఆలయ ధర్మ కర్త రాధారెడ్డి తెలిపారు. ప్రతి రోజూ మధ్యాహ్నం భాగవతారిణి స్వర్ణలతచే హరికథ కాలక్షేపంతో పాటు ప్రతి రోజూ రాత్రి శ్రీ వెంకటేశ్వర కళా నాట్యమండలి ఆధ్వర్యంలో వీధి నాటక ప్రదర్శన ఉంటుందని చెప్పారు.